నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT
# నిజామాబాద్
శనివారం 9 డిసెంబర్ 2023
SATURDAY, DECEMBER 9, 2023
NIZAMABAD
పేజీలు : 8
PAGES

**మిగ్‌జాం** తుఫాన్ ప్రభావమేమో కానీ ఉమ్మడి జిల్లా గజగజ వణికిపోతున్నది. ఉష్ణోగ్రతలు వేగంగా తగ్గిపోతుండడంతో ప్రజానీకం తీవ్ర ఇబ్బంది పడుతున్నది. చలికాలం ఇలా ప్రారంభమైందో లేదో శీతల గాలులు దడ పుట్టిస్తున్నాయి. డిసెంబర్ నెలలోనే అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలను శుక్రవారం మంచు దుప్పటి కప్పేసింది. ఉదయం తొమ్మిది దాటినా పొగమంచు వీడకపోవడంతో ప్రజలు, ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు.


నస్రుల్లాబాద్‌లో చలి మంట కాచుకుంటున్న ప్రజలు ..

## మంచు దుప్పటి

ఇందూరును కమ్మేసిన పొగమంచు



# నాణ్యతకు మారుపేరు 'విజయ డెయిరీ'

వినియోగదారులకు నాణ్యమైన పాల సరఫరా



- నిజామాబాద్ డెయిరీలో ప్రస్తుత సీజన్‌లో 9 వేల లీటర్ల పాల సేకరణ
- రోజుకు పాల ప్యాకెట్ల విక్రయాల ద్వారా రూ.1.50 లక్షల ఆదాయం

**వ్యవసాయరంగానికి** పెద్దపీట వేసిన మాదిరిగానే పాడి పరిశ్రమను ప్రోత్సహించడానికి గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది. రైతులను పాడిరంగం వైపు ప్రోత్సహించడంతో పాటు పాల ఉత్పత్తి పెంచడమే లక్ష్యంగా ప్రోత్సాహకాలు ప్రకటించింది. ఈ ఏడాది ఏప్రిల్ ఒకటి నుంచి గేదె పాలు లీటర్‌కు రూ.73 నుంచి రూ.80కి పెంచి పాడి రైతులకు ఇస్తున్నది. గిట్టుబాటు ధర రావడంతో గేదెల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చేందుకు చిన్న, సన్నకారు రైతులు ఆసక్తిని చూపుతున్నారు. మరోవైపు వినియోగదారులకు ప్రైవేట్ డెయిరీల కన్నా తక్కువ ధరకే విజయ డెయిరీ స్వచ్ఛమైన పాలు అందిస్తున్నది.

– నిజామాబాద్ రూరల్, డిసెంబర్ 8

వివరాలు 3లో

VIJAYA
TELANGANA
Simply the Best

# సమన్వయంతో పని చేస్తేనే అభివృద్ధి

- కామారెడ్డి జడ్పీ చైర్‌పర్సన్ దఫేదార్ శోభారాజు
- జడ్పీ సాధారణ సర్వసభ్య సమావేశంలో పలు ప్రతిపాదనలకు అంగీకారం
- సభ్యుల గైర్హాజరు

-వివరాలు 8 లో..

# ఈసీఐఎల్‌కు ఈవీఎంల తరలింపు


ఈవీఎంల తరలింపును పర్యవేక్షిస్తున్న కామారెడ్డి కలెక్టర్ జితేశ్ వీ పాటిల్

- సాంకేతిక సమస్యలు తలెత్తిన ఈవీఎంల మరమ్మతు కోసం..
- రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తరలింపు
- పర్యవేక్షించిన కలెక్టర్లు రాజీవ్‌గాంధీ హన్మంతు, జితేశ్ వీ పాటిల్

- వివరాలు8లో..